




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి : 04 సంచిక : 505 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 26-ఫిబ్రవరి 2025 పేజీలు : 16 వెల రూ.6/







# ఢిల్లీ వెళ్లడం తప్పా..

## తెలంగాణకు ఏం చేశారు.. రేవంత్‌పై కేటీఆర్ విసుర్లు



: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడు 36వ సారి కూడా రేవంత్‌రెడ్డి ఢిల్లీ పోయారని విమర్శించారు. ఎన్నిసార్లు ఢిల్లీ పోయి కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. హెూంశాఖ ,విద్యాశాఖ, సంక్షేమ శాఖకు మంత్రులను



# 2 రోజుల్లోనే రూ. 30,77,000 కోట్ల పెట్టుబడులు..

## కేంద్ర హెూంమంత్రి షా ప్రశంసలు

భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మారుస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ( కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ ) రాజధాని భోపాల్‌లో 2 రోజుల పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ చివరి రోజైన నేడు అమిత్ షా హాజరైన క్రమంలో పేర్కొన్నారు. ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో

ముగియనున్న
# కుంభమేళ..
## - అప్రమత్తమైన ప్రభుత్వం



లక్నో, ఫిబ్రవరి 25: ప్రయాగ్ రాజ్ వేదికగా జరుగుతోన్న మహా కుంభమేళా మరికొన్ని గంటల్లో ముగియనుంది. 144 ఏళ్లకు ఒక్క సారి వచ్చే ఈ మహాకుంభ మేళ.. ఫిబ్రవరి 26వ తేదీ శివరాత్రి రోజు ముగియనుంది. మహాకుంభ మేళ చివరి రోజు కావడంతోపాటు అదే రోజు శివరాత్రి పర్వదినం కూడా కావడంతో.. గంగా స్నానానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశముంది. యాత్రికులు రాకపోకలు సజావుగా సాగేందుకు ఉన్నతాధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది.



కాలుష్య దేశాల్లో..
## భారత్ టాప్-3
### బంగ్లాదేశ్, పాక్‌కు తొలి రెండుస్థానాలు ఏక్యూఐ-2024 నివేదికలో వెల్లడి

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశాల్లో భారత్ మూడోస్థానంలో ఉన్నట్లు రియల్-టైమ్ గాలి నాణ్యత వివరాలను అందజేసే ఓపెన్‌సోర్స్ సంస్థ ఎయిర్ క్వాలిటీ

ఆ విషయం
# నిరూపించాలి..
## రేవంత్‌కు కిషన్‌రెడ్డి సవాల్



# రాష్ట్రానికి వెయ్యి కోట్లు

- ఎస్ఏఎస్ కింద కేంద్రం నుంచి నిధులు
- మార్చి మొదటి వారంలో ఖాతాకు జమ
- రెవెన్యూ ఆధునీకరణకు రూ.397 కోట్లు
- వ్యవసాయ రంగానికి రూ.605 కోట్లు



(అమరావతి–
కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్)ను ఉపయోగించుకొని రాష్ట్రానికి నిధులు తీసుకొస్తామన్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం(సీఎస్ఎస్)కింద ఏపీకి కేంద్రం రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. మార్చి మొదటివారంలో ఈ నిధులు రెవెన్యూ, వ్యవసాయ పద్దుల కింద రాష్ట్ర ఖాతాలో జమవుతాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ మొత్తాన్ని మౌలిక వసతుల కల్పనకు వాడుకోవడానికి కేంద్రం అనుమతి

# ముగియనున్న కుంభమేళ..


## అప్రమత్తమైన ప్రభుత్వం



లక్నో, ఫిబ్రవరి 25: ప్రయాగ్ రాజ్ వేదికగా జరుగుతోన్న మహా కుంభమేళా మరికొన్ని గంటల్లో ముగియనుంది. 144 ఏళ్లకు ఒక్క సారి వచ్చే ఈ మహాకుంభ మేళ.. ఫిబ్రవరి 26వ తేదీ శివరాత్రి రోజు ముగియనుంది. మహాకుంభ మేళ చివరి రోజు కావడంతోపాటు అదే రోజు శివరాత్రి పర్వదినం కూడా కావడంతో.. గంగా స్నానానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశముంది. యాత్రికులు రాకపోకలు సజావుగా సాగేందుకు ఉన్నతాధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఇక ప్రయాగ్ రాజ్‌లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు అమలు చేయనున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక కుంభమేళ ముగియనున్న నేపథ్యంలో బుధవారం భారీ ఎత్తున కార్యక్రమాలు జరగనున్నాయి. అయితే త్రివేణీ సంగమంలో ఇప్పటి వరకు 60 కోట్ల మందికిపైగా పుణ్యస్నానం ఆచరించారు. దేశ విదేశాల నుంచి ఈ కుంభమేళకు కోట్లాది మంది భక్తులు తరలి వచ్చారు. ప్రధాని మోదీతో సహా రాజకీయ, సినీ, క్రీడాలతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పుణ్య స్నానం ఆచరించారు. 2025, జనవరి 13వ తేదీన ఈ మహాకుంభమేళ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఇంకోవైపు మౌని అమవాస్య సందర్భంగా జనవరి 30వ తేదీన ప్రయాగ్ రాజ్‌లో పుణ్య స్నానం ఆచరించేందుకు కోట్లాది మంది భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పదుల సంఖ్యలో భక్తులు మరణించగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించింది.

## 2 రోజుల్లోనే రూ. 30,77,000 కోట్ల పెట్టుబడులు..

భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మారుస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ రాజధాని భోపాల్‌లో 2 రోజుల పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ చివరి రోజైన నేడు అమిత్ షా హాజరైన క్రమంలో పేర్కొన్నారు. ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారన్న ఆయన, ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో గనులు, ఖనిజాలు కూడా సమృద్ధిగా ఉన్నాయన్నారు. గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయని, రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. దీంతో మధ్యప్రదేశ్ దేశానికి పత్తి రాజధానిగా మారిందన్నారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌తో రూ. 30,77,000 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాల( )పై సంతకాలు జరిగాయని అమిత్ షా ప్రస్తావించారు. రెండు రోజుల్లో రెండు వందలకు పైగా భారతీయ కంపెనీలు, రెండు వందలకు పైగా గ్లోబల్ కంపెనీల %జజూా%లు, ఇరవైకి పైగా యూనికార్న్ వ్యవస్థాపకులు, యాభైకి



పైగా దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చారని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్ ఆహార ప్రాసెసింగ్‌కు కూడా ఒక ముఖ్యమైన రాష్ట్రంగా పరిగణించబడుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి మంచి వాతావరణం లభిస్తుందని తాను హామీ ఇస్తున్నట్లు చెప్పారు అమిత్ షా. అంతేకాదు ఎంపీ మన దేశ గొప్ప వారసత్వాన్ని కూడా గుర్తు చేస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. దీంతోపాటు 2047 నాటికి మన దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో మధ్యప్రదేశ్ ముఖ్యమైన సహకారాన్ని కలిగి ఉంటుందన్నారు. ఈ క్రమంలో భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, వివిధ రంగాలలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన విధానాలు భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మార్చడంలో సహాయపడతాయన్నారు. ఇక్కడ అభయారణ్యం, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి కూడా ఉందన్నారు.

రెండు రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సును ఫిబ్రవరి 24న ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇది ఫిబ్రవరి 25న ముగిసింది. దేశంలోని అనేక మంది కీలక పారిశ్రామికవేత్తలు ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు.

## కాలుష్య దేశాల్లో.. భారత్ టాప్-3

### బంగ్లాదేశ్, పాక్‌కు తొలి రెండుస్థానాలు

### ఏక్యూఐ-2024 నివేదికలో వెల్లడి

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశాల్లో భారత్ మూడోస్థానంలో ఉన్నట్లు రియల్-టైమ్ గాలి నాణ్యత వివరాలను అందజేసే ఓపెన్‌సోర్స్ సంస్థ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) వెల్లడించింది. 2024 సంవత్సరంలో సగటు ఏక్యూఐ 140తో బంగ్లాదేశ్, 115 ఏక్యూఐతో పాకిస్థాన్ మొదటి రెండు స్థానాల్లో ఉండగా.. 111 గాలి నాణ్యతతో భారత్ మూడోస్థానంలో నిలిచింది. టాప్-10లో మిగతా స్థానాల్లో బహ్రెయిన్(103), నేపాల్(100), ఈజిప్ట్(92), యూఏఈ(90), కువైత్(89), తజకిస్థాన్(89), కిర్గిస్థాన్(87) ఉన్నాయి. ఏక్యూఐ 50లోపు ఉంటే.. కాలుష్యపరంగా సురక్షిత దేశాలుగా పరిగణిస్తారు. ఒక్క ఈజిప్ట్ మినహా.. టాప్-10లో ఆసియా దేశాలే ఉండడం గమనార్హం..! ఏక్యూఐ విడుదల చేసిన టాప్-50 కాలుష్య నగరాల్లో సింహభాగం ఉత్తరభారత దేశంలోనే ఉన్నాయి.

ఇంకా చెప్పాలంటే.. టాప్-12 స్థానాలన్నింటినీ భారతే ఆక్రమించింది. ఏక్యూఐ 169తో దేశ రాజధాని న్యూఢిల్లీ ముందంజలో ఉండగా.. తర్వాతి స్థానంలో గ్రేటర్ నోయిడా(166) ఉంది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా(140) 13 స్థానంలో నిలిచింది. ఏక్యూఐ డేటా పరంగా భారత్‌లోని దక్షిణాది నగరాలు కొంత వరకు సురక్షితమైనవే అయినా.. రియల్-టైమ్ డేటాలో మాత్రం దక్కన్ పీటభూమి దిగువ ప్రాంతాలు టాప్‌లో ఉంటున్నాయి. మంగళవారం సాయంత్రం 6 గంటలకు తమిళనాడులోని తూటికోరిన్(225), దిండిగల్(201), కరూర్(195) టాప్-3లో ఉండగా.. ఏపీలోని జమ్మలమడుగు(189), చిత్తూరు(188) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



## ఢిల్లీ వెళ్లడం తప్పా..

### తెలంగాణకు ఏం చేశారు.. రేవంత్‌పై కేటీఆర్ విసుర్లు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడు 36వ సారి కూడా రేవంత్‌రెడ్డి ఢిల్లీ పోయారని విమర్శించారు. ఎన్నిసార్లు ఢిల్లీ పోయి కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. హెూంశాఖ ,విద్యాశాఖ, సంక్షేమ శాఖకు మంత్రులను కూడా నియమించుకోలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి.. తెలంగాణ నుంచి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపి వేస్తాడా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ యాదికొస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఢిల్లీ వెళ్లడం తప్పా తెలంగాణకు రేవంత్ ఏం చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు సహాయక చర్యలను మరింత వేగవంతంగా కొనసాగిస్తూనే జరిగిన ప్రమాదంపై,అందుకు బాధ్యులైన వారిపై విచారణ చేపట్టాలని కోరారు. ఇవాళ(మంగళవారం) కేటీఆర్ ఒక ప్రతిక ప్రకటన విడుదల చేశారు.

## : ఆ విషయం నిరూపించాలి..
## రేవంత్‌కు కిషన్‌రెడ్డి మాస్ సవాల్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (  వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా రిప్లై ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి (%ఖఅంష్టుఅ =వసఎఎ +%) అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హెూదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు.

## రాష్ట్రానికి వెయ్యి కోట్లు

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్)ను ఉపయోగించుకొని రాష్ట్రానికి నిధులు తీసుకొస్తామన్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం(సీఎస్ఎస్)కింద ఏపీకి కేంద్రం రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. మార్చి మొదటివారంలో ఈ నిధులు రెవెన్యూ, వ్యవసాయ పద్దుల కింద రాష్ట్ర ఖాతాలో జమవుతాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ మొత్తాన్ని మౌలిక వసతుల కల్పనకు వాడుకోవడానికి కేంద్రం అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం కోటాలో గ్రామీణ రెవెన్యూ రికార్డుల ఆధునికీకరణ ప్రాజెక్టు కింద డిపార్ట్‌మెంట్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ దేశంలోని ఆరు రాష్ట్రాలకు రూ.615 కోట్లు కేటాయించింది. అందులో ఒక్క ఏపీకే రూ.397 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదించింది. రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం(ఎసఏఎస్) కింద ఈ నిధులు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖలోని వ్యయ విభాగానికి కేంద్ర భూ వనరుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ నవాల్‌సింగ్ మీనా లేఖ రాశారు. ఈ ప్రతిపాదనకు వ్యయ విభాగం ఆమోదం తెలిపింది. ఇదిలా ఉంటే, డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్ మేనేజ్‌మెంట్ ప్రొగ్రామ్(డీఐఎల్ఆర్ఎంపీ) కింద వచ్చే నిధులను రెవెన్యూ రికార్డుల ఆధునికీకరణ, ఆధునిక రికార్డ్ రూమ్‌ల ఏర్పాటు, భూమి రికార్డుల డిజిటలైజేషన్, భూములకు అక్షాంశ, రేఖాంశాలతో కూడిన పొజిషన్‌తో పాటు 12 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయించడానికి వినియోగిస్తున్నారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చును సీఎసఎస్ కింద కేంద్రం ఇచ్చే నిధులతో సర్దుబాటు చేసుకోవచ్చు. అంటే ముందు ప్రభుత్వం ఖర్చుపెట్టి, ఆ తర్వాత డీఐఎల్ఆర్ఎంపీ, మరో ప్రాజెక్టు కింద నిధులు క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంది.

# రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు మాజీ ఎంపీ నామ



అక్షర విజేత ఖమ్మం:

మహా శివరాత్రి పండుగ పర్వ దినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలన్నారు. శివుని కృపతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాన్ని, అష్టయిశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదాం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని శ్కైవ క్షేత్రాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు, తదితర సదుపాయాలను కల్పించాలని, ఎక్కడా ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరుతారు కనుక అధికారులు అప్రమత్తంగా ఉంటూ భక్తులుకు ఏ ఇబ్బందీ కలగకుండా స్వామి వారిని దర్శించుకునేలా చూడాలని నామ సూచించారు.

## సాయి ఉమాధినేష్ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

అక్షర విజేత ఖమ్మం :






మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ, జలగం నగర్ కి చెందిన సాయి ఉమధినేష్ ఇటీవల యక్సిడెంట్ కు గురై ఖమ్మం లోని ఆరోగ్య హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వారు వెంటనే స్పందించి హాస్పిటల్ కి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి వివరాలుఅడిగితెలుసుకున్నారు.డాక్టర్ లకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి త్వరగా కోలుకోవాలని దేవున్ని ప్రార్థించారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు సంగయ్యా,ఖాజా మియా,కళ్లెం.శేష్ రెడ్డి,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రామప్పకు ప్రత్యేక బస్సులు.

### -వరంగల్ టు డిపో మేనేజర్ జ్యోత్స్న.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



బుధవారం రోజున మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ రామప్పకు వచ్చే భక్తులకు బస్సు సౌకర్యాలను హనుమకొండ నుండి రామప్పకు ఉదయం 6.30 గంటల నుండి, ప్రతి గంటకు ఒక బస్సును అలాగే ములుగు నుండి, రామప్పకు మధ్యాహ్నం 14.30 నుండి , 15 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపినారు.అంతేకాకుండా భక్తుల రద్దీని బట్టి మరిన్ని బస్సు లను నడుపడానికి సిద్ధముగా ఉన్నట్టు తెలియజేసినారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించిన వేల

అక్షర విజేత కొండపాక



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బందారంలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వివిధ హోదాలలో వ్యవహరించారు జిల్లా విద్యాధికారిగా నిమ్మ అభిషేక రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలుగా రాగుల అర్చన,మండల విద్యాధికారిగా కట్ట అనురాధ, పీఇటి గా రాగుల అఖిల,ఉపాధ్యాయులుగా రవళి, అంజలి, స్రవంతి, పావని, అలేఖ్య, భవాని కల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.అత్యుత్తమ విద్య బోధన గావించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రామచంద్రం తెలిపారు, ఉపాధ్యాయ బృందం. ఎన్ వెంకట్రెడ్డి,వి నర్సిరెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ బాల కనకయ్య,మల్లారెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ తండ్రి అంజయ్యకు ఘన నివాళి.





### -వివిధ పార్టీల నాయకుల ప్రగాఢ సానుభూతి.
### -అంతిమయాత్రలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

మంచాల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ నాన్న చీరాల అంజయ్య మరణించిన విషయం తెలుసుకొని ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), దండెం రాంరెడ్డి, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఆరుట్ల గ్రామంలో అంజయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాషా, బహదూర్ నాయక్, మంచాల మండలం వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెధిరె హన్మమంత్ రెడ్డి, జిల్లా నాయకుడు వెదిరె వేణు గోపాల్ రెడ్డి, గుండెమోని మల్లేష్ ముదిరాజ్, వెదిరె వెంకట రమణారెడ్డి, చెన్న రెడ్డి గూడ మాజీ సర్పంచ్ అంబోత్ కిసాన్ నాయక్, కంబాలపల్లి బుగ్గ రాములు, మాధగోని జంగయ్య గౌడ్, సపావట్ శ్రీధర్ నాయక్, తాడూరి రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు దాసరిమోని ప్రవీణ్ ముదిరాజ్, చంద్రశేఖర్ చారి, ఆరుట్ల ఒగ్గు కళాకారుడు సాయి, చిందం జంగయ్య, కందాల నరేష్, జాటోత్ సాయి, ఉసిగారి మధు, తంగడిపల్లి అక్షయ్ రెడ్డి, మనీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపవాసాలతో సహనం సదాచారం అలవడుతాయి






### -జే ఐ హెచ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఇష్రత్ భాను

అక్షర విజేత ఖమ్మం :

పరోపకారం అలవర్చుకునేందుకు ర%శీ%జాన్ నెల ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇష్రత్ భాను అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఉర్దు ఘర్ షాదీఖానా లో నిర్వహించిన రమజాన్ నెల స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడుతు దివ్యఖుర్ఆన్ సమస్త మానవాళికంతటికి మార్గదర్శక గ్రంథమన్నారు. దైవుని అభీష్టం, మానవుని జీవన విధానం తెలియజేసే పవిత్ర గ్రంథమే దివ్వ ఖుర్ఆర్. ఆల్లాహ్ ఆదేశాలు బోధనలు లోకానికి అందించిన అధ్యాత్మిక సారం. ఖుర్ఆన్ అంటే పఠించే గ్రంథం. ఈ మాసంలో అధికంగా ఖుర్ఆన్ ఏకాగ్రతతో అర్థం చేసుకుంటూ పఠించాలి దైనందిన కార్యక్రమాలకు తక్కువ సమయాన్ని కేటాయిస్తు మిగిలిన కాలమంతా దైవనామ స్మరణ, ఖుర్ఆన్ పఠన ఆరాధనల్లో గడపాలని అన్నారు. ప్రకృతి వనరులైన గాలి, నీరు, సూర్యరశ్మి ఏవిధంగా మానవాళి సొంతమో ఖుర్ఆన్ గ్రంథమూ అందరి సొంతమని, ఇది ఏ ఒక్కరి సొత్తూ కాదని ఆయన అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు నష్టాలు, బాధలు వచ్చినా సహనంతో ఓర్చుకునే గుణాన్ని మానసిక దృఢత్వాన్ని రంజాన్ నెల శిక్షణ ఇస్తుందని అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫహీం సుల్తానా మాట్లాడు తూ రమజాన్ మాసం అందరికి శుభాలు. క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రమజాన్ నెల అన్నారు. ఉపవాసాల ప్రత్యేకత, జకాత్ ప్రాముఖ్యత గురించి ముస్లిం మహిళలందరికి అవగాహన ఉండాలన్నారు. రంజాన్ నెలలో ఉపవాసం ఉంటు గర్వం, ఈర్ష్య, చాడీలు చెప్పడం, అసత్యాన్ని పలకడం, అసత్యాన్ని ఆచరించడం మాననివారు ఉపవాసం పాటిస్తున్నట్లు కాదన్నారు. అందుకే ప్రతి వ్యక్తి భక్తిశ్రద్ధలతో ఉపవాసం పాటించాలని అన్నారు. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉంటూ ఏ విధంగా అయితే సత్కార్యాలు ధానధర్మాలు చేస్తున్నాము మిగతా కాలంలో కూడా అలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ, ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ సభ్యులు సైదా బాను , సీమ అతహర్, షాహెదా సుల్తానా , అఫ్రోజ్, హాజిరా, నూరీ అఫ్శా ,నస్రీన్,షాజియా, సమినా, అయిషా , సుమయ్య ఫర్జానా, సీమా, ఫైజా ,నాజియా, జహెరా , ఫాతిమా , మహిళలలు పాల్గొన్నారు.

# మార్చి 8 నుంచి పండితాపురంలో శ్రీరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ జాతర





### -కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

అక్షర విజేత ఖమ్మం :

మార్చి నెల ఎనిమిదో తారీకు నుంచి 11 వ తారీకు వరకు కొమ్మి నేపల్లి-పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత తొమ్మిదవ రోజున ఆనవాయితీ ప్రకారం జాతర కార్యక్రమం ప్రారంభమగునని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు శివాలయం ప్రాంగణంలో జాతరకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి వందల సంవత్సరాల క్రితం నుండి కొమ్మినేపల్లి- పండితాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి ఏడాది పాల్గొనమాసం శుద్ధ ఏకాదశి నాడు అర్ధరాత్రి 12 గంటలకు జరుగుతుందని, ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి కూడ దాదాపు 50 వేల మందికి పైగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్లు సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. గతంలో ఇక్కడ ఎడ్ల పందాలు, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని, మా చిన్నతనంలో దూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు కట్టుకొని వచ్చేవారని గుర్తు చేశారు. మార్చి 8 వ తారీకు స్వామివారి గుడికి తోరణాలంకరణ, 9వ తారీకు కళ్యాణం, పదవ తారీకు ఊరేగింపు కార్యక్రమం, 11 వ తారీకు పూర్ణాహుతి కార్యక్రమం , సందర్భానుసారంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్లి బాబు యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల మల్లికార్జున రావు, పూజారి రామలింగేశ్వర శర్మ, మేకపోతుల మహేష్, భూక్యా నాగేంద్రబాబు పాడిబండ్ల ప్రసాదు జలగం శ్రీను శీలం పుల్లయ్య బండి లక్ష్మీ నర్సు,బండి ఉపేందర్,గుగులోత్ రవి బొమ్మ గాని పిచ్చయ్య, తురక బిక్షం బండి ఎల్లయ్య, దేరంగుల తిరపయ్య, చల్ల మల్లయ్య శివరాత్రి చిన్నబాబు, దొడ్ల వెంకన్న, దరావత్ నాగరాజు, దాసరి గురేష్ అనంతల శ్రీను, చల్ల గోపి చిర్రా అచ్చయ్య కుంచపు కృష్ణ, బొమ్మ గాని శ్రీను చల్ల వీరన్న సూతగాని వీరన్న, వేముల వీరబాబు బత్తుల వీరబాబు బుర్ర రాజాలు, సురభి మంగయ్య, బోనెపల్లి బాబు, తొండల ముత్తయ్య, పల్లె ఉపేందర్ ఉన్నాం ప్రభాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**అక్షర విజేత పటాన్చెరువు**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ మహాదేవుని ఆలయంలో నిర్వహించే వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల పోస్టర్ ను మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యులకు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన శివాలయాలలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు పాల్గొన్నారు.





# పలు కుటుంబాలనుపరామర్శించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి





**అక్షర విజేత ఖమ్మం :**

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం వైరా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి కొణిజర్లలో మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు సూరంపల్లి రామారావు, ఏన్కూరులో కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వర్ణ రామారావు నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత కొణిజర్లలో కొనకంచి మోషే తల్లి రోజమ్మ ఇటీవల మృతి చెందగా.. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏన్కూరు మండలం జన్నారం గ్రామంలో గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి మరణించగా.. వారి కుటుంబ సభ్యులను ఎంపీ రఘురాంరెడ్డి పరామర్శించి.. అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను,, నాయకులు స్వర్ణ ప్రహ్లాద రావు, ముక్తి వెంకటేశ్వరరావు, నల్లమల శివకుమార్, కట్ల సత్యనారాయణ, మేకా ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి



## -సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్,వై విక్రమ్ పిలుపు

**అక్షర విజేత ఖమ్మం :**

ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలనీ సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా,శ్రీకాంత్ వై విక్రమ్ లు అన్నారు. సిఐటియు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం 3 టౌన్ లో ఆర్ జె సి కాలేజీలో ప్రైవేట్ టీచర్స్ ని కలిసి వారిని ఓటు వేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్ లు మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలలో అలుగుబెల్లినర్సిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మొదటి ప్రాధాన్యత ఓటు నర్సిరెడ్డి కి వేయాలని వారు కోరారు. ఆరు సంవత్సరాలు నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా




కొనసాగారు ఆయన ఎమ్మెల్సీగా ఎన్నుకున్న తర్వాత ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలిలో వారి గళాన్ని వినిపించడంలో ముందున్నారు. విద్యారంగ సమస్యలను కూడా ఆయన వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరిగింది. కాబట్టి ఇక ముందు కూడా ఎన్నికలలో నర్సిరెడ్డి ని గెలిపిస్తే ఉపాధ్యాయులకి విద్యార్థులకి మంచి జరుగుతుందని వారి సమస్యల పట్ల నిరంతరం పోరాడతారని అందుకే వారిని గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హమాలీ యూనియన్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, వజేనేపల్లి శ్రీనివాసరావు, షేక్ హిమామ్ , యర్రా రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని ఎంపీడీవో సిలార్ సాహెబ్ అన్నారు.గత వారం రోజుల నుండి ఎండలు పెరగడం తో మంగళవారం మండల కేంద్రంలో చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడ%శీ% చాలా సంతోషం అని ఆయన అన్నారు. ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పాదాచారులు, నిత్యం మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే పోయే వారి కొరకు ముందస్తుగా తిరుమలాయపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఎంపిడివో అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గ్రామ పంచాయతీ లో ప్రజలు రద్దీ గా ఉండి కూడలి ప్రాంతం లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప%శీ%చాయతీ కార్యదర్శులకు ఎంపిడివో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి సుజాత దమ్మాయిగూడెం కార్యదర్శి ఉపేందర్ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళ స్థలాల సాధన కోసం దశలవారిగా ఆందోళనలు

## -మూడు జర్నలిస్ట్ యూనియన్ల నిర్ణయం




**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మం నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాల సాధన కోసం దశలవారిగా పోరాటమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్లు నిర్ణయించాయి.రాష్ట్రప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు యూనియన్ల స్టిరింగ్ కమిటి సమావేశం మంగళవారం ఖమ్మం నగరంలోని టిఎన్ జివో భవనంలో జరిగింది.ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాల కోసం గత ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి భూమిని కేటాయించే విషయంలో ప్రసుత్త ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా ఉద్యమమే శరణ్యమని మూడు యూనియన్లు భావించాయి.గత ప్రభుత్వంలో మంత్రివర్గ సమావేశం తీర్మాణం చేసి జివోలు జారీ చేసినప్పటికి ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం అభిప్రాయపడింది.హైద్రాబాద్ లోని జవహర లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటి కి సంబంధించిన విషయంలో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును ఖమ్మం సోసైటికి అన్వయించి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఈ సమావేశం అభిప్రాయపడింది.జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి కేటాయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు ఉద్యమబాట పట్టాలనినిర్ణయించాయి.అందులోభాగంగా మార్చి మొదటి వారంలో మూడు యూనియన్లు,స్థంబాద్రి హౌజింగ్ సోసైటి ఆధ్వర్యంలో విస్త్రుత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ తరువాత దశలవారి ఆందోళనకు వెళ్ళాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది.ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ద్రష్టికి తీసుకెళ్ళీన తరువాత ఆందోళన బాట పట్టాలని మూడు యూనియన్లు ఏకగ్రీవంగా తీర్మాణించాయి.జర్నలిస్టుల కు ఇళ్ళ స్థలాలే సాధనే ఏకైక ఏజెండాగా పోరుబాట పట్టుతామన్నారు.టియుడబ్ల్యుజె ఐజెయు ఎలక్ట్రాకిన్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వై సాంబశివరావు, టిజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు శెట్టి రజనీకాంత్ ,టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రాము పాల్గొన్నారు.

# ఇంచర్ల గ్రామంలో మహా శివరాత్రి జాగరణ ఉత్సవాలు

## -ఇంచర్ల గ్రామ ఉత్సవ కమిటీ




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇంచర్ల గ్రామంలో మహాశివరాత్రి జాగరణ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఇంచర్ల మహాశివరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటల నుండి, ఇంచర్ల ప్రాథమిక పాఠశాల మైదానంలో మహాశివరాత్రి జాగరణ ఉత్సవాలు జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు, గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని ఆశీర్వాదములు పొందాలని మహాశివరాత్రి జాగరణ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# సిరిసినగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



**అక్షర విజేత కొండపాక**

విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. అన్ని సబ్జెక్టులలో ఉత్తమంగా బోధించిన ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులుగా పుల్ల అర్చన, జిల్లా విద్యాశాఖ అధికారిగా భాను ప్రసాద్, ఉప విద్యాశాఖ అధికారిగా మేకల పూజిత వ్యవహరించారు. ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పెద్దివిటల్ అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**అక్షర విజేత కుకునూర్ పల్లి**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కరి నరేందర్ రెడ్డి ని గెలిపించండి అని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పునూరి వీరేశం పట్టభద్రులను కోరారు. మంగళవారం కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామంలో ఏర్పాటు చేసినా మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని అభ్యర్థించారు

# ఆధ్యాత్మిక కేంద్రంగా మర్పడగ క్షేత్రం



**అక్షర విజేత కొండపాక**

భక్తి భావం పెంపొందించడంతోపాటు ఆధ్యాత్మిక కేంద్రంగా మర్పడగ క్షేత్రం విరాజిల్లుతుందని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొండపాక మండలం మర్పడగ విజయదుర్గ సమేత క్షేత్రంలో కృష్ణంవందే జగద్గురుమ్, రామం భజే శ్యామలం సంస్థల ఆధ్వర్యంలో విబుధ సంసర్గ మర్పడగ విజయదుర్గ అనే పుస్తకాన్ని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రుత్ కుమార్ తో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ దుర్గ మాత అనుగ్రహం సాధించాలంటే మనోభావాలతో స్తుతించాలన్నారు. సకల భక్తుల మనోభీష్టాన్ని నెరవేర్చే విజయదుర్గ మాతను భక్తిశ్రద్ధలతో కొలిచే అవకాశం దొరకడం ఈ ప్రాంత వాసులు అదృష్టమన్నారు. ఎంతోమంది భక్తుల కోరికలు తీరుస్తున్న ఈ క్షేత్రం రోజురోజు విరాజిల్లుతుందన్నారు. తెలుగు పండితుల కోసం క్షేత్ర నిర్వాహకుల డాక్టర్ చెప్పెల హరినాధ శర్మ సూచనలతో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని విద్యాశాఖ పక్షాన త్వరలో నిర్వహిస్తామన్నారు. ఏ వ్యాధులు లేని బంధమే ఆత్మీయ బంధం అని క్షేత్ర నిర్వాహకులు హరినాధ శర్మ అన్నారు. కార్యక్రమంలో సంగీతం నరసింహారావు మంచినీళ్ల సరస్వతి, ఉంద్రాళ్ళ రాజేశం ఉపాధ్యాయులు కవులు పుస్తక రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, డిఈఓ ను ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి ని గెలిపించాలని పట్టభద్రులను కోరిన

## -ఎమ్మెల్యే సత్యం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ట్యూటర్ గా జీవితం ప్రారంభించి ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు నెలకొల్పి వేల మందికి ఉపాధి అవకాశాలు లక్షల మంది విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని పట్టభద్రులారా ఆలోచించండి అలాంటి వ్యక్తికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే ఇంకా మెరుగైన సేవలను విద్యారంగంలో అందిస్తారని తప్పకుండా నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మల్యాల మండల కేంద్రంలో బ్లాక్ ఆఫీస్ వద్ద మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పత్రికల సమావేశంలో కోరారు. కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి,ఆది రెడ్డి,లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ముత్యపు శంకర్, తిరుపతి,లక్ష్మణ్,సతీష్ రెడ్డి,చారి,హరినాథ్,అనిల్, దూస వెంకన్న,వినయ్, వెంకటేష్,కట్కూరి శీను, ముధం శీను,మర్రి లక్ష్మణ్, నల్లపు మల్లేశం,బట్టు విజయ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.






# జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా భౌతిక శాస్త్ర విభాగంలో జిల్లా స్థాయి పోటీలు









**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-**

ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ అటానమస్ కళాశాల నందు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పలు విభాగాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరిగినది. క్విజ్, వన్ మినిట్ షో, ఇన్నోవేటివ్ ఐడియాస్, వక్తృత్వ, పోస్టర్ ప్రదర్శన అంశాలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నుండి వివిధ ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాల లు మరియు జూనియర్ కళాశాల నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగినది. ప్రతి విభాగం నందు పోటీలో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ తో పాటు మొదటి రెండవ విజేతలకు బహుమతులు ఇవ్వనున్నామని భౌతిక శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ డాక్టర్ పి అనిత తెలిపారు. ఐదు విభాగాల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కళాశాల వివిధ విభాగాల ఆచార్యులు పాల్గొనడం జరిగినది. సుమారుగా వివిధ డిగ్రీ కళాశాలలు మరి జూనియర్ కళాశాల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎండి జకీరుల అభినందించారు. ఇటువంటి పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులు అన్ని విధాల వారి కెరియర్ కు ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. అదేవిధంగా పోటీలను ఉన్నతంగా ప్రదర్శించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల భౌతికశాస్త్ర అధిపతి డాక్టర్ పి అనిత మాట్లాడుతూ విద్యార్థుల సహజ నైపుణ్యాలను వెలికి తీయటంలో కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ముందుంటుందని జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇటువంటి కార్యక్రమాలు మునుముందు భౌతిక శాస్త్ర విభాగము నుండి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమమునకు కన్వీనర్ గా సూరంపల్లి రాంబాబు వ్యవహరించారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగ ఆచార్యులు బి శ్రీనివాస్, కె కిరణ్ కుమార్, బి రాజశేఖర్, ధర్మయ్య, మీ అనురాధ పాల్గొన్నారు. ఈ క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి, వివిధ విభాగాల నుండి అధ్యాపకులు కె. కార్తిక్, డాక్టర్ పి. రవికుమార్, పి.శ్రీనివాస్, డాక్టర్ పి రామచంద్ర రావు, బిందుశ్రీ, ఇంద్రాణి, డాక్టర్ పి. విజయకుమార్, ప్రభాకర్, జే.అనిత కుమారి, గౌసియా షేక్, కె. మధు, డాక్టర్ పి పూర్ణచంద్రరావు డాక్టర్ ఎన్ అనిత తదితరులు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ఫిబ్రవరి 28న కళాశాల నందు జరిగే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుక కార్యక్రమంలో సర్టిఫికెట్లు మరియు బహుమతులు ప్రధానం జరుగుతుందని తెలియజేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి






## - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 628 మంది ఉన్నారని వివరించారు. 09 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 09 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు.



# శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థుల వరస మరణాలపైఖమ్మండిసిపి, ఏసిపికి పిడిఎస్యు ఫిర్యాదు





**అక్షర విజేత ఖమ్మం :**

శ్రీచైతన్య విద్యాసంస్థల వరస మరణాలపై పోలీసులు చర్యలు తీసుకుపోతే రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను, హైకోర్టును ఆశ్రయిస్తాం.తక్షణమే శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ను అరెస్టు చేయాలి.పిడిఎసు డిమాండ్.శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థుల వరస మరణాలపై విచారణ చేయాలని, తక్షణమే చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ను అరెస్టు చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో ఎడిషనల్ డిసిపి నరేష్ కుమార్ కి,ఏసీపీ రమణమూర్తి కి ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా పిడిఎసు యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో దేగల యోగానందిని అనే విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడి వారం రోజులు గడుస్తున్నా ఇంతవరకు కేసు నమోదు చేసి, ఘటన కారణమైన వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని అన్నారు. మల్లంపాటి శ్రీధర్ తన ఆర్థిక, అంగ బలంతో విద్యార్థుల మరణాలపై కేసులు నమోదు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారని అన్నారు. ఇంకా ఎంతమంది విద్యార్థులు బలైయితే పోలీసులు విద్యాశాఖ అధికారులు స్పందిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తన ఆర్థిక దోపిడీ ద్వారా ఇంకా ఎంతమంది ప్రాణాలను శ్రీధర్ బలిగొ%శీ%టాడని ప్రశ్నించారు. అధికారులు స్పందించకపోవడానికి గల కారణాలను సమాజం ముందు ఉంచాలన్నారు. శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, స్కూల్స్ లో నాసిరికమైన భోజనం విద్యార్థులకు మానసిక వేదన వారి తల్లిదండ్రులకు ఫీజుల దోపిడి తప్ప విద్యను అందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి మల్లంపాటి శ్రీధర్ పై హత్య కేసు నమోదు చేయాలని, విద్యాశాఖ అధికారులు ఈ విద్యాసంస్థల్లో రాబోయే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను నిలిపివేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం టేక్ ఓవర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. పోలీసులు, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను , హైకోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో. పిడిఎసు యు నాయకులు. సాగర్ గాంధీ కిరణ్ ,కౌసల్య , విజయ్, ప్రశాంత్ మహేష్ భాను పాల్గొన్నారు.

# మహా కాలునికి మారేడుదళం

**అక్షర విజేత కొండపాక**



శివనామ స్మరణయే చింతలన్ దొలగించి శుభములను గూర్చును శూలపాని భవసాగరములోన బడియున్న భనులకు పంచాక్షరి మంత్ర ప్రధమ జూపు అభిషేక ప్రియుడిని యాంచిక నాధుని మనసారా ధ్యానించ మంగళమిదు మారేడు దళములు మదనారి పూజింప అక్షయ ధనమిచ్చు యాక్ష సఖుడు భక్తవత్సల హర హర భాను తేజ నీదుపూజభద్రమో సగునీలకంఠ సతము అభయమ్ము ని నిచ్చేడి సామలోల శర్వ! దుద్దెడ! పురవాస! శంభు దేవ!! గొల్లపల్లి రఘురామ శర్మ (తెలుగు భాష ఉపాధ్యాయుడు) దుద్దెడ

## విద్యా రంగ సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి..

## -ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కి పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది..



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని.. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించేలా అసెంబ్లీలో చర్చించాలని మరియు విద్యారంగ సమస్యలపై మాట్లాడాలని స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి పి.డి.ఎస్.యు నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వరంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పేద విద్యార్థులకు రావలసిన పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల దాదాపు 8 వేల కోట్లు రూపాయలు ఉన్నాయని. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు ఒక్కసారి కూడా విడుదల చేయలేదన్నారు. దీనివల్ల లక్షలాదిమంది నిరుపేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉందని. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలకు నిధులు లేక మౌలిక సదుపాయాలు తదితర అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు.కనీసం మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం,స్వీపర్లు కూడా సరిగా లేని పరిస్థితి దాపురించిందన్నారు. ఇవన్నీ పూర్తి చేయాలంటే విద్యా రంగానికి సరిపడా నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని. అందుకు గాను రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రభుత్వం ఇచ్చినట్టు 20 శాతం నిధులు కేటాయించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కోరారు ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు , నాయకులు అందడి శ్రీధర్, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పటాన్చెరులో ఫ్రీ చికెన్ మేళా





**-ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి**

**-పౌల్ట్రీ పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి..**

**-అపోహలు, భయాలు తొలగించేందుకు కృషి**

**-27 న కంపెనీ ప్రతినిధులతో సమావేశం..**

**అక్షర విజేత పటాన్చెరువు**

ప్రజలలో చికెన్ తినడంపై అపోహలు భయాలు తొలగించేందుకు.. పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులను ఆదుకునేందుకు అతి త్వరలో పటాన్చెరు నియోజకవర్గంలో చికెన్ మేళా ఏర్పాటు చేసి.. ఉచితంగా చికెన్ వంటకాలు, గుడ్లు పంపిణీ చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చికెన్ వ్యాపారులతో ఆయన సమావేశమయ్యారు. బర్డ్ ఫ్లూ సమస్య మూలంగా నెల రోజులుగా కొనుగోళ్ళు లేక తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి రోజు నష్టాలను ఎదుర్కొంటూ.. జీతాలు చెల్లించలేక.. నరకయాతన అనుభవిస్తున్నామని వాపోయారు. ఇందుకు స్పందించిన స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. పటాన్చెరు నియోజకవర్గంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని.. ప్రజలు ఇటువంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. కేసులు నమోదు కాని ప్రాంతంలో.. నిర్భయంగా చికెన్ ఉత్పత్తులు తినవచ్చని అన్నారు. ఈనెల 27వ తేదిన పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి.. నియోజకవర్గం వ్యాప్తంగా చికెన్ ఉత్పత్తులతో చికెన్ మేళా ఏర్పాటు చేసి.. ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు..

## సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్

## -తాండూర్ రైల్వే స్టేషన్ ను

## -అమృత్ భారత్ కింద పనులను సందర్శించారు



**అక్షర విజేత, తాండూరు**

వికారాబాద్ జిల్లా తాండూర్ రైల్వే స్టేషన్ ను మంగళవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పరిశీలించారు. దక్షిణ మధ్య రైల్వే స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న వివిధ పనులతో పాటు అమృత్ భారత్ స్టేషన్ కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి మీడియాతో మాట్లాడుతూ వాడి నుంచి సికింద్రాబాద్ వరకు కొనసాగుతున్న రైల్వే విద్యుత్తు, రైల్వే ట్రాక్ నిర్మాణం మరియు సిగ్నల్స్ వ్యవస్థ యొక్క పనితీరును పరిశీలిస్తున్నమని, అమృత్ భారత్ రైల్వే స్టేషన్ లో భాగంగా తాండూర్ లో కొనసాగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని అన్నారు. ఈ స్టేషన్ ను 24 కోట్ల రూపాయలతో ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఆధునికరిస్తున్నట్లు తెలిపారు. విశాలమైన స్టేషన్ ఎంట్రన్స్ తో పాటు ప్లాట్ ఫామ్ లు, విశ్రాంతి గదులు, లిఫ్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరేడు నెలల్లో పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులో రానున్నాయని అన్నారు. ఈ సందర్భంగా తాండూర్ కు విచ్చేసిన జనరల్ మేనేజర్ ను స్థానికులు శాలువాలు, మాలలతో ఘనంగా సన్మానించారు. ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ రైలును తాండూర్ నుంచి కొనసాగించాలని లేదా పల్నాడు ట్రైన్ ను పొడిగించాలని తాండూర్ వాసులు మేనేజర్ ను కోరుతూ వినతి పత్రం అందజేశారు.



# జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా





**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.**

**- టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా పత్రాలు అందజేత..**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:.**

జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా టీఎస్ జేయు యూనియన్ సభ్యులకు మంగళవారం రోజున కలెక్టర్ అందచేశారు. ఈ సందర్బంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాల కు గురై ఇబ్బందులు పడుతుంటారనీ, ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టుల కు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్,ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్, పెండెం భిక్షపతి,చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల మంగళవారం కళాశాలలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి,ప్రిన్సిపాల్ మోతె శివ రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలకమైనదని, ఇంటర్మీడియట్ తర్వాత తమ భవిష్యత్తును సరైన దారిలో నిర్మించుకునేందుకు విద్యార్థులకు అవకాశ%శీ% కలుగుతుందన్నారు,మార్చి నెల 5 నుండి 20 తారీకు వరకు ఇంటర్ పరీక్షలు జరుగనున్న దృష్ట్యా విద్యార్థులు సమయం వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు శ్రీవాణి,అత్తినేని శ్రీనివాస్,వేనేపల్లి సంధ్య,మహమ్మద్ నవాబ్, యముల శ్రీనివాస్,గగడం రచన,బాసని నరేష్, పురాణం శ్రీధర్,దమ్మయ్య శ్రీకాంత్,కేశవేని శ్రీనివాస్, నగునూరి పూర్ణిమ,ఆవారీ సంపత్,అక్తరి భాను,నాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల విద్యార్థి



**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట లో గల జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలకు చెందిన కే అశోక్ కుమార్ రాష్ట్ర కబడ్డీ క్రీడలో ఎంపిక కావడం జరిగింది. జి అశోక్ కుమార్ అశ్వరావుపేట లో గల జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఎంపిక కాబడిన ప్రశంసా పత్రాన్ని జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాణి చేతుల మీదుగా అశోక్ కుమార్ కి అందజేశారు. ప్రిన్సిపాల్ రేణుక రాణి మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన అశోక్ కుమార్ మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి వెళ్లడానికి ఎంతో కృషి చేశాడు. ఎంతో పేద కుటుంబంలో జన్మించిన అశోక్ కుమార్ క్రీడలపట్ల మరియు చదువు పట్ల అత్యంత ఆసక్తి కలిగి ఉంటాడు. మట్టిలో మాణిక్యం అన్నట్లుగా సాధారణ స్థాయి నుండి మ్యాట్ మీద ఆడే స్థాయికి ఎదిగినందుకు చాలా సంతోషం అన్నారు , కష్టపడే వ్యక్తిత్వం, ఆ వ్యక్తిత్వమే ఈరోజు రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యేలా చేసింది అందుకు మాకు మా సిబ్బందికి చాలా సంతోషకరం అన్నారు. అలాగే అశోక్ కుమార్ కు ఉన్న ఆసక్తిని గమనించి క్రీడలకు సంబంధించిన నియమ నిబంధనల విషయంలో గానీ ఆడే విధానంలో లోటుపాట్లను చక్కగా వివరిస్తూ మా పాఠశాల పీఈటి వసంత్ కూడా తన వంతు పాత్ర పోషించారు అన్నారు.

## ఉత్సాహంగా కళాశాలలో వీడ్కోలు సమావేశం



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ ఊట్కూర్**

ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని.ప్రిన్సిపల్ మురళీధర్ చారి ఆకాంక్షించారు.కళాశాలలో మంగళవారం ఉత్సాహంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ గ్రామంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాలలో చేర్పించాలనారు.విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు...





# ఓం నమ శివాయ

**-భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు**
**-మహారాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సంజయ్ రాథోడ్ కు ఘన స్వాగతం**
**-భూకైలాస్ దేవాలయ వ్యవస్థాపకులు వాసు పవర్ నాయక్,**
**-సోదరుడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షుడు శంకర్ నాయక్**








**అక్షర విజేత, తాండూర్**

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం ప్రముఖ శైవ క్షేత్రంగా పేరుగాంచిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగ దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు

ఈ సందర్భంగా బుధవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈరోజు అనగా ఫిబ్రవరి26వ తేది మహా శివరాత్రి పర్వదినాన మహారాష్ట్ర నేల, మీరు, సంరక్షణ శాఖ మంత్రి సంజయ్ రాథోడ్ ఆహ్వానిస్తున్నారు తాండూర్ మండలం అంతారం వాసుపవర్ నాయక్ తాండా భూకైలాస్ ద్వదశ జ్యోతిర్లింగ దేవాలయ వ్యవస్థాపకులు వాసుపవార్ నాయక్ సోదరుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ఆల్ ఇండియా బంజార సంఘం అధ్యక్షులు శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు మహరాష్ట్ర నేల, నీరు, సంక్షేమ శాఖ మంత్రి సంజయ్ రాథోడ్ బుధవారం అనగా ఈరోజు మద్య ప్రదేశ్ నుంచి ప్రత్యేక విమానంలో విచ్చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బేగంపేట్ కు చేరుకొని అక్కడినుండి ప్రత్యేక హెలి క్యాప్టర్ ద్వారా తాండూరు మండలం అంతారం వాసు పవర్ తండా భూకైలాస్ ద్వాదశ జ్యోతిలింగాల దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సలు హాజరవుతారని పర్యటన వివరాలను ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1గంటలకు చేరుకుని భూకైలాస్ బ్రహ్మోత్సవాల పూజలో పాల్గొంటారని, తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక హెలిక్యాప్టర్లో తిరుగు ప్రయాణం అవుతారని ప్రకటించారు. మరోవైపు మంత్రి సంజయ్ రాథోడ్ రాక సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు వాసు పవార్ నాయక్, శంకర్ నాయక్ పవార్లు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికలు కు పటిష్ట బందోబస్తు.

**- బందోబస్తు కి 300 మంది పోలీసులు.**
**- 163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు**
**- ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదు.**
**- పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయి.**
**-సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

27వ తేదీన జరగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సామాగ్రికి రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి, అధికారులకు సూచించారు. ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం పోలీసు ప్రాథమిక విధి అని, మార్గం లో అన్ని స్థితిగతులు పరిశీలించాలని, ఇబ్బందులు వస్తే అధికారులకు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచార ఇవ్వాలని సూచించారు. పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లు క్యూ లైనులో ఉండాలన్నారు. పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్ లోకి వెళ్ళవద్దు అని సూచించారు. ఇతరులను పోలింగ్ బూత్ లోకి అనుమతించద్దు అన్నారు. ఈ నెల 27 వ తేదీన జరుగనున్న నల్గొండ- ఖమ్మం - వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 23 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందనీ వివరించారు. దీనికి సంభందించి 300 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. ఏడు రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 23 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని, సి సి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని ఎస్పి కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని, క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలని, ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలని, ఎవరూ తగాదాలు పెట్టుకోవద్దని, బయట ప్రచారం చేయవద్దని, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదు అని గ్రహించాల న్నారు. 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నదని, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వెయ్యాలని ఎస్పీ వివరించారు.

# పేదల జీవనోపాధిని పెంచకుండా అభివృద్ధి ఎలా సాధ్యం.









## -కేంద్ర బడ్జెట్- ప్రజలపై ప్రభావం అనే అంశంపై సెమినార్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలకు వ్యతిరేకమైనదని వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల రాష్ట్ర నేతలు విమర్శించారు. దాన్ని సవరించాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకుంటే సకల ప్రజల తిరుగుబాటు తప్పదని కార్పొరేటర్ అనుకూలమైన, పేదల జీవనోపాధిని పెంచలేని బడ్జెట్ ను దేశ ప్రజలు భరించలేరన్నారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో 'కేంద్ర బడ్జెట్–ప్రజలపై ప్రభావం' అనే అంశంపై రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లో అధ్యక్షులు రామచందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు, వ్యకాస జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య అధ్యక్షతన జిల్లా సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీఎస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం వెలగడం లేదని, నలిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా, ఎయిడ్స్ కంటే భయంకరమైన పేదరికం దేశంలో పెరుగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. పేదల జీవనోపాధిని పెంచకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. తాగునీటి అవసరాల కోసం గత బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం రూ.74 వేల కోట్లు మాత్రమే కేటాయించి, కేవలం రూ.20 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని మండిపడ్డారు. మరోవైపు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్రం ఆహార భద్రత కోసం 27శాతం నిధులను కోత విధించిందన్నారు. ఇక పేదలకు పౌష్టికాహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. 30 కోట్ల మంది జనాభా భూమిపై శ్రమను చేస్తూ దేశ ఆర్థిక స్థితిని పెంచుతున్నారని గుర్తు చేశారు. వీరికి రెండున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాల్సి ఉంటే కేవలం రూ.80వేల కోట్లు బడ్జెట్ కేటాయించి కేంద్రం చేతులు దులుపుకుంటోందన్నారు. కేంద్రం ఆవాస్ యోజన పథకానికి కేవలం రూ.50 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. దేశంలో పేదోది సొంతింటి కల ఎలా నెరవేరుతుందని ప్రశ్నించారు. కేంద్రం ప్రతి పేదోడి ఇంటి నిర్మాణం కోసం రూ 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు కలిపి రూ.15 లక్షలు చొప్పున ఇంటి నిర్మాణం కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. వచ్చే బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించారు. రైతాంగానికి సబ్సిడీల కోత విధించడం సరికాదన్నారు. కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు సరిగ్గా లేవన్నారు. సమాజంలో సకల జనులకు సమానత్వంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో 500 మంది కుబేరుల వద్ద రూ 324 లక్షల కోట్ల ఆదాయం పోగై ఉందని విమర్శించారు. దేశంలో రాజకీయాలు కూడా వ్యాపారమయంగా మారాయన్నారు. విద్యా, వైద్యం సైతం వ్యాపార వర్గంల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. ప్రభుత్వాలు మారినా తమ విధానాలను మాత్రం మార్చుకోవడం లేదని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ పేరుతో రైతులను నిర్వాసితులను చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వీఎస్ రావు మాట్లాడుతూ జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగడంలేదని విమర్శించారు. 16శాతంగా ఉన్న ఎస్సీలకు 5శాతం, ఏడు శాతంగా ఉన్న గిరిజనులకు రెండు శాతం, ఏడు శాతంగా ఉన్న మైనార్టీలకు రెండు శాతం బడ్జెట్ కేటాయింపులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రాజు, చంద్రమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య, కె.జగన్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్, మధుసూదన్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్, డి.జగదీష్, జె.రుద్రకుమార్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి కవిత, నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పుష్పమ్మ, సిహెచ్.జంగయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆర్.జంగయ్య, జిల్లా నాయకులు కె.జంగయ్య, శ్యాంసుందర్, తావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ ఊట్కూర్**

ఊట్కూర్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల మొగ్దుమ్ పూర్ లో ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గా జి నందిని, ఈవో గా మనుష, ఎంఈఓ గా శిరీష, కలెక్టర్ గా సింధుజ వ్యవహరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులగా వ్యవహరించిన విద్యార్థులు పాఠాలు ఎంతో చక్కగా బోధించడం జరిగింది .పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం వలన విద్యార్థులకు ఉపాధ్యాయుల నిరంతర శ్రమ తెలియడంతో పాటు తాము కూడా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్ళాలని లక్ష్యం పెట్టుకోవడానికి ఎంతగానో దోహదం చేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్ చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్,నర్మద , శ్రీదేవి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# హర హర మహాదేవో తో మారు మ్రోగనున్నా శైవక్షేత్రాలు



**అక్షర విజేత తిరుమలాయపాలెం**

మాఘ మాసంలో కృష్ణ పక్షం చతుర్దశి తిథిలో వచ్చే మహాశివరాత్రి రోజున మహా శివరాత్రి నాడు కష్టాల నుంచి విముక్తి కోసం మూడు రోజుల క్రితం మహాశివరాత్రి రోజున శివుడిని ప్రసన్నం చేసుకోవడానికి పాలు, పెరుగు, తేనె గంగాజలంతో అభిషేకం చేయవచ్చు. రుద్రాభిషేకం చేయడం వల్ల భక్తులకు శివునిప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది జీవితంలో సుఖ సంతోషాలు, సంపదలు వస్తాయని నమ్ముతారు. మహా శివరాత్రి రోజున శివుడు, పార్వతి దేవి వివాహం జరిగింది. అందుకే ఈ రోజు శివ భక్తులకు ముఖ్యమైన రోజు. శివ భక్తులు ఈ రోజు కోసం సంవత్సరం అంతా వేచి చూస్తారు. శివుని ఆశీర్వాదం పొందడానికి, ఈ రోజు ఉపవాసం ఉంటారు.మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు. ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజు. హిందువుల క్యాలెండరులో ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ మహా శివరాత్రి పండుగ సందర్భంగా ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ వినిపించింది. మహా శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రామై న తీర్థాల కు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ప్రకటించింది.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ ఫారెస్ట్ అధికారులకు వినతి పత్రం అందజేత





**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట రాష్ట్రంలో అటవీ ప్రాంతాల అంతట తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, ముఖ్యంగా తునికాకు యూనిట్లను వేలంపాటలు నిర్వహించడం. లేదా ప్రభుత్వమే సేకరించడం గాని, తునికాకు సీజన్ ప్రారంభించాలని ముఖ్యంగా తునికాకు మోడెం నరికించే పనులు విస్తృతంగా చేపట్టాలని, తద్వారా ఆదివాసీలకు, ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని. 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని. గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో మంచినీరు, వైద్య సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో జరిగే పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా నిలువ గోదాములు నిర్మించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున అశ్వారావుపేట ఫారెస్ట్ కార్యాలయం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ, ఈ సంవత్సరం అనగా 2025 వేసవికాలంలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసులకు, ఇతర పేదలకు ఉపాధిని కల్పించటానికి మంచి అవకాశం ఉన్నదని, తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన అటవీ ఆదాయ వనరని, దీని కోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి కూడా అవసరం ఉండదని అన్నారు.తునికాకు యూనట్లను వేలం పాటలు నిర్వహించి గాని, ప్రభుత్వం నిర్వహించడం ద్వారా గాని, మోడం నరికించే పనులు చేపడితే ఉత్పత్తి విస్తృతంగా వస్తుందని,ఆకు వేపుగా పెరుగుతుందని వారన్నారు. ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు చేతినిండా పని లభిస్తుందని,ఆదాయం వస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వాలుగా చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఈ కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఈ పని భారమైనది కాదని,ఈ పనులు చేయడం ద్వారా ఏజెన్సీలో లక్షలాది మందికి ఉపాధి లభించడమే కాకుండా, బయట ప్రాంతాల్లో ఉన్న లక్షలాది బీడీ వర్కర్స్ కూడా ఉపాధిని దొరుకుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత వనరులను వినియోగించుకొని ఈ ప్రాంతంలోనే ప్రభుత్వమే స్వయంగా బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దాని అనుబంధంగా నిలువ గోదాములు ఏర్పాటు చేసి, లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు గోకినెపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాశీంపూర్ గ్రామంలో తల్లి కొడుకు ఆత్మహత్య పై మిస్టరీగా మారిన సంఘటన

### -గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం

### -ఎస్సై శంకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు

**అక్షర విజేత, తాండూర్**



వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో ఘోరం జరిగింది. మండల పరిధిలోని కాశీంపూర్ గ్రామంలో తల్లి నరసమ్మ, కొడుకు మొగులప్పల ఆత్మహత్య మండలంలో కలకలం రేగింది. అయితే ఈ ఆత్మహత్యలపై పలు అనుమానాలకు తావిస్తుందని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. భర్త జన నంగాలను నుంచి రక్తస్రావం కావడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు భార్య రేణుక పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఇద్దరి శవాలను తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. భార్య రేణుకను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. దీనిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతుందని తెలియజేశారు.